


రాత్రి పన్నెండయింది. వసుంధర అప్పుడే మంచం మీద పడుకుంది. కానీ నిద్రపోవడం లేదు. పాపం. వసుంధర రాత్రుళ్ళు నిద్రపోయేది చాలా తక్కువే. చాలా మందిలా గడియారంతో సమానంగా కాలకృత్యాలు సరిదిద్దుకునే అదృష్టం ఆమెకి లేదు. వసుంధరకి




వంటరిగా వుండాలన్నా, నిద్రపట్టక మంచం మీద దొర్లాలన్నా భయం.

పక్క మంచం మీద అన్నీ మర్చి హాయిగా నిద్రపోయే పదహారేళ్ళ కూతురు పావనిని చూస్తే ఆ భయం కొండలా యెదుగుతుంది. అందుకే కూతుర్ని లేపి మాటల్లోకి దింపి తను మొదట నిద్రలోకి వెళ్ళిపోతుంది వసుంధర.

అవును. వసుంధర కిరాయి నటి, దేశంలో ఓ మాదిరి పేరున్న నటీమణుల్లో ఆమె ఒకత్తె! పౌరాణిక నాటకాలనీ, సాంఘిక నాటకాలనీ భేదం లేదు. యే పాత్ర అయినా వేస్తుంది.


నిజానికి వసుంధర జీవనాధారం నాటకాలు. నాటకాలు ఆమెని పెంచాయి, పోషించాయి. నాటక కళకి సేవచేసి ఆ కళకి అంకితం అయిన మహా మంచి నటి. నాటక రంగంలో మహాల్లో వసుంధర పేరు ముందు అడుగు పెట్టినప్పుడు చిల్లర కనపడక పోవచ్చు గానీ ఆమె వేషాలు, ఆ తరువాత ప్రధాన



పాత్రలు వేసింది. నాలుగైదు సంవత్సరాలు వరుసగా ఆమె హీరోయిన్ వేసిన నాటకాలు బహుళ జనాదరణ పొందాయి....

తనకు పోటీల్లో వచ్చిన బహుమతుల్లో అన్నీ కాకపోయినా కొన్నయినా ఆమె యీ నాటికీ మిగుల్చుకోగల్గింది.... యిరవై యేళ్ళలో యెందరో మనుషులు, యెన్నో అనుభవాలు - నాటకాల్లో కూడా జరుగుతాయని వూహించలేనివి యెదురు చూసింది.... మొహానికి రంగులు వేసుకున్న మనుషుల నిజరూపాలు చాలా మందికన్నా బాగా వసుంధరకి గుర్తు.

కారణం వసుంధర ఆడది కావడం, పైగా యే అండదండలూ లేని ఏకాకి అవడం....



త్రిరుచునాపల్లికి 20 మైళ్ళ దూరంలో 'నాడార్ పల్లి' అనే గ్రామం వుంది. ఆ గ్రామంలో వాద్యార్ అని పేరుపడ్డ ఓ 60 ఏళ్ళ పెద్ద మనిషి, తులసి అనే 18 ఏళ్ళ యువతిని వివాహమాడాడు. భర్త చనిపోతే, భార్యకూడా ప్రాణాలు తీసుకుని చనిపోవాలనీ, అది పుణ్యమనీ వాద్యార్ తరచు తులసికి బోధిస్తూ వచ్చాడు. 1975 మే 3 న వాద్యార్ కి అకస్మాత్తుగా జబ్బు చేసింది. తను చనిపోతాననే భయంలో పడ్డాడతను. "నేను చనిపోతే, నీవూ చనిపోవాలి. తెలుసా?" అంటూ

ఈ మధ్య వసుంధరకి తరుచు తన చిన్నతనం గుర్తుకు వస్తోంది. అలా వసుంధర జీవితానికి యేనాడు భయపడలేదు. పదిహేనేళ్ళ వయసులో తండ్రి తాగొచ్చి యింట్లో అల్లరి చేస్తూంటే తన దారిన తను వొదిగి వోమూల నుంచునేది....

తాగనప్పుడు, మనిషిగా వున్నప్పుడు గారం చేసిన తండ్రే - చిత్తుగా తాగి చిల్లర తిట్లు తిడితే సహించి వూరుకునేది....

వయసు మీదకిదూకి కోరికలు చిలువలూ పలవలూ వేస్తూంటే -



పక్కింటి చలపతి వచ్చి ప్రేమ కబుర్లు చెబితే బేల మొహం వేసుకుని వింతగా చూసేది.

ఆమె చదువుకోలేదు. అందుకే ఆమెకి ప్రేమకీ మోసానికీ తేడా తెలియదు. యవ్వనం ఓ నందన


(పక్క పేజీ తరువాయి)


అతడు భార్యకి మరీ మరీ బోధించేదుట. చనిపోయే విధంగా వాగ్దానం చేయించుకున్నాడు కూడా.

'సంబంధం' అనే కుర్రాడిచేత 'విషం' తెప్పించి తను చనిపోగానే, ఆ విషం మింగి చనిపోవలసిందిగా వాద్యార్ తులసికి విషం వున్న సీసా యిచ్చాడు.

మర్నాడు తులసి వాద్యార్ కి మందు యిస్తూ, ఆ మందులో వాద్యార్ తెప్పించి యిచ్చిన విషం కలిపి యిచ్చింది. వాద్యార్ చనిపోవటం జరిగింది. అయితే గ్రామస్థులు కొందరు వాద్యార్ చావుని అనుమానించి, పోలీసు రిపోర్ట్ యిచ్చారు. తులసి చేసిన పని బయట పడిపోయింది. తన భర్త తరచు తనని చావమని బోధించటంవల్లే తులసికి వాద్యార్ అంటే అసహ్యం ఏర్పడిందట.

ప్రస్తుతం భర్తను చంపిన నేరానికి తులసి జైలు శిక్ష అనుభవిస్తోంది. ఏడేళ్లు ఆమెకు కారాగార శిక్ష విధించబడింది. భర్త తనని చనిపొమ్మని బోధించిన విషయాన్ని కోర్టు కొంతవరకు నమ్మినట్టు జడ్జిమెంట్ లో ఉదహరించబడింది. *





వనం అని, అక్కడ గండు కోయిల లతోపాటు గండు పిల్లులు కూడా షికార్లు చేస్తూ వుంటాయనీ ఆమెకి యెవరూ చెప్పలేదు. పవిత్రత, పెళ్ళి యివి ఆడదాని జీవితాన్ని మలుపు తిప్పుతాయని, హద్దు దాటితే రసభంగంఅయి, జీవితం అస్తవ్యస్తం అవుతుందని ఆమెకి తెలియలేదు.

అందుకే చలపతి ప్రేమ పేరు చెప్పి ముద్దులడిగినా, పెళ్ళి పేరు చెప్పి వళ్ళు దోచుకున్నా వూరుకుంది.

అలా రోజులు వెడితే బాగానే వుండేది.

కానీ ఓ రోజు తప్ప తాగి వసుంధర తండ్రి లారీ కిందపడి వారం రోజులు తీసుకుని తీసుకుని పోయాడు. ఆ తరువాత చలపతి పెళ్ళి పేరు చెప్పి వసుంధరని బెజవాడ రైల్వే ప్లాట్‌ఫారంమీద వదిలి పరారీ అయ్యాడు.

అప్పుడే వసుంధరకి తను ఏకాకి అయినట్టూ,తను మోసపోయినట్టూ తెలిసొచ్చింది.లోకం అంటే పెద్ద వలలాంటిదని, అందులో తనలాంటి చేప పిల్లలు పడి తీరడం తప్పదనీ, మరో దారి లేదనీ అర్థమయింది.

ఆ తరువాతే వసుంధర నటిగా మారింది.


కళ పేరు చెప్పి మొహానికి కల్తీ రంగులు పులిమినా - నటన పేరు చెప్పి శరీరంలో వంపులు చూపించమన్నా, సాహిత్యం అని బూతు పాటలు పాడమన్నా వసుంధర అభ్యంతరం చెప్పలేదు. మూడు వైపులా నీలం తెరలు — చుట్టూ రంగురంగుల మనుషులు, ఎదురుగా వేలాది జనం—యివే తెలుసు ఆమెకు. రెండేళ్ళు యెన్నో పౌరాణిక నాటకాల్లో చిల్లర మల్లర వేషాలు వేసింది. నటులమని చెప్పే వాళ్ళందరి మాటలూ నమ్మింది.... తెరమీదా తెరవెనుకా వాళ్ళు చేసే చేష్టల్ని సహించింది. వసుంధరకి-యిరవై యేళ్ళు వచ్చేటప్పటికి మగ



వాళ్ళంటే గౌరవం పోయింది. నాటకరంగం అంటే ఆమె దృష్టిలో బ్రతుకు తెరువు చూపించిన ఆదరువు.... యివే తెలుసు.

సరిగ్గా ఆ రోజుల్లోనే సుబ్బారావు ఆమెకి పరిచయం అయ్యాడు. సుబ్బారావు దర్శకత్వం చేపట్టిన ఓ సాంఘిక నాటకంలో మొదటి సారి వసుంధరకి పాత్ర దొరికింది.

అతను నాటకం పుస్తకం యిచ్చి, అందులో వసుంధర వేయ





బోయే వేషం గురించి దాని లోతు పాతులూ ఓగంట చెప్పి- అడ్వాన్సు యిచ్చి వెళ్ళాడు.

ఆ నాటకం రిహార్సల్స్ ఓ నెల రోజులు జరిగాయి. అప్పుడే వసుంధరకి నాటకాలంటే నిజమైన అర్థం తెలియడం మొదలు పెట్టింది. నటన అంటే ఆమెకి వున్న అభిప్రాయాలు సుబ్బారావు మార్చి, విడమర్చి చెబుతూంటే కళ్ళు యింతలు చేసుకుని వినేది- వసుంధర.

నాటకం విజయవంతం అవడంతో వసుంధరకి బెజవాడలో కొంచెం పేరు వచ్చింది. సుబ్బారావు నడిపే సమాజంలో ఆమెకి స్థానం దొరికింది.

వసుంధర ఆ తర్వాత పల్లె పడుచు, యన్.జీ.వో. విశ్వశాంతి, కప్పలు, నాటకాల్లో వేషాలు వేసింది. సుబ్బారావు ఆమెకి బళ్ళారి రాఘవ గురించి, కొప్పరపు సుబ్బారావు గురించి, ప్రజా నాట్యమండలి నాటక రంగంలో తెస్తున్న మార్పుల గురించి, రాజారావు, స్థానం నరశింహారావుల నటన గురించి చెప్పేవాడు.

ఓ రోజు సుబ్బారావు వెళ్ళేటప్పటికి వసుంధర మంచంమీద పడుకొని యేడుస్తూ కనపడింది. సుబ్బారావుని చూసి మరింత బావురుమంది. అతను అనునయిస్తే జరిగిన కథ చెప్పింది.

" ఆ కంట్రాక్టర్ భూషణం యింటికొచ్చాడు. యేవేవో అన్నాడు. నన్ను అన్నా నేను యిదయ్యేదాన్ని కాదు. మిమ్మల్ని నన్నూ కలిపి...."

సుబ్బారావు నవ్వేశాడు.

"నవ్వుతారేమిటి. బాగా నేవుంది" అంది కళ్ళు తుడుచుకుంటూ.

"నాటకాల్లో వేషాలు వేసే వాళ్ళంతా చెడ్డ వాళ్ళనీ, చెడిపోతేనే యీ రంగంలోకి వస్తారనీ మన వాళ్ళకో దురూహ వుంది."


"అందుకని వాళ్ళకోసం చెడిపోవాలా. యిదేం న్యాయం"

"న్యాయం కాదు. నటీమణు లంటే తేలిక భావం. మొహానికి రంగు పూసుకుంది కదా, మనసుకి పూసుకోక పోతుందాఅని ధైర్యం."

"బాగా బుద్ధిచెప్పి పంపాను."

సుబ్బారావు నెమ్మదిగా అడిగాడు

"నీకు నీ వాళ్ళన్న వాళ్లెవరూ లేరా"






"వుహూ" అంది తలొంచుకునే....

"ఒక్కర్తివే వుంటున్నావన్న మాట"

"మరేం చేయాలి....నా కర్మకొద్దీ మా అమ్మ చిన్నప్పుడే పోయింది....నాన్నపోయి రెండేళ్ళయ్యింది...."

"ఆడదానివి. అందులో పైకొస్తున్న నటివి....నీకో అండ లేకపోతే కష్టమే...." నవ్వుతూ అన్నాడు సుబ్బారావు.

"యెక్కడైనా దొరుకుతారేమో చూడండి. కొనుక్కుంటాను."

"కిరాయికయితే దొరుకుతారు ....నీ జీవితాన్ని అంటిపెట్టుకు వుండాలే. యిబ్బందే...."

అంత దుఃఖంలోనూ వసుంధర నవ్వేసింది....

"పోనీ పెళ్ళి చేసుకుంటే పోలా" అన్నాడు సీరియస్‌గా.

"యెవర్ని...."

"బావుంది....ఆడవాళ్ళని చేసుకొనేందుకయినా తయారుగా వున్నట్టున్నావు. చూస్తే...."

"గతిలేని దానికి గంజీ కూడే అన్నారు...."

సుబ్బారావు నవ్వుతూ అన్నాడు



"పోనీ నన్ను చేసుకోకూడదు" అని. వసుంధర గలగల నవ్వేసింది. "యిప్పటికి నాటకాల్లో మనం పది పన్నెండు పెళ్ళిళ్ళు చేసుకున్నట్టు గుర్తు. యిది మరొకటి అవుతుంది. అంతేగా...."

"నీ కిష్టమైతే నిజం పెళ్ళే చేసు

## నైతిక విలువ

జానకిరామయ్యది పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెం. ఇదివరకు అతను బస్‌స్టాండ్‌లో తిరుగుతూ పుస్తకాలమ్ముకుంటూ వుండేవాడు. దానితో జీవనోపాధి గడవటం కష్టంగా వుంది. 1971 లో అతను మద్రాసు చేరాడు.

'శ్రీమతి' అని ఒక కూతురు తప్ప అతడికి నా అనే వాళ్ళు వేరే ఎవరూ లేరు. మద్రాసు వచ్చేనాటికి శ్రీమతికి 32 ఏళ్ళు. బీదతనం వల్ల జానకిరామయ్య కూతురికి వివాహం చేయలేక పోయాడు. మద్రాసు చేరాక అతడు సంవత్సరంపాటు చూలైలో టింబర్ డిపోలో తెలుగు లెక్కల గుమస్తాగా పనిచేశాడు. ఆ జీతం కూడా అతడికి అంతంతమాత్రమనిపించి ఉద్యోగం మానివేసి, పారీస్‌కార్నర్‌లో ఓ పేవ్‌మెంట్ మీద జాతకాలు చెప్పేందుకని చాప పరిచాడు. ఇప్పటికి అతడు ఆ వృత్తిలోకి దిగి మూడేళ్ళు పైబడింది. 1974 లో కూతురుని 27 ఏళ్ళ కుర్రాడైన 'ప్రభు' అనే అతనికిచ్చి వివాహం చేశాడు. శ్రీమతితో ప్రభు సంవత్సరంపాటు కాపురం చేసి, ఒకనాటి రాత్రి జానకిరామయ్య యింటికివచ్చి, "నీ కూతురు నాకన్నా పెద్దది. నన్ను మోసగించి, ఆమెను నాకు అంటగట్టావు" అంటూ తగాదా పెట్టుకున్నాడు. "నీవు నాయుడినని చెప్పావు. నీవు క్రిస్టియన్‌వని ఆ తరువాత తెలిసింది. నేను తగాదా పడ్డానా? గొడవొద్దు వెళ్ళు." అని జానకిరామయ్య సర్దిచెప్పబోయాడు. వినలేదతడు. నలుగురూ పోగయ్యారు. ప్రభుని తన్ని పంపేశారు. మర్నాడు ప్రభు, జానకి రామయ్య మోసగాడనీ, పేవ్‌మెంటు మీద కూర్చుని అమాయకుల్ని మోసగిస్తూ వుంటాడనీ పోలీసు రిపోర్ట్ యిచ్చాడు.

(మిగతా పక్క పేజీలో)

కుందాం" సుబ్బారావు వసుంధరని సూటిగా చూస్తూనే అన్నాడు.

వసుంధర కళ్ళెత్తి ఓ మారు సుబ్బారావుని చూసి, మంచంకోడు మీద కూర్చుని...."పొడు, అడగడం మర్చిపోయాను, కాఫీ కలిపి తేనా?" అంది.


"ముందు నాకు జవాబు చెప్పు"

"యీ వేళ రిహార్సెల్సు ఉన్నాయండీ" అంది మాట మారుస్తూ.

సుబ్బారావు వసుంధరని మాట మార్చనివ్వలేదు....లోపలికి వెడుతూంటే అడ్డుకున్నాడు....

"యేదో లక్ష అనుకుంటాం.

(పక్క పేజీ తరువాయి)



జానకిరామయ్యకు నిజంగానే జాతకం చెప్పటంలో లోతుపాతులు తెలియవు. పోలీసులు అతన్ని అరెస్టు చేశారు. విచారణలో అతడు అమాయకుల్ని మోసగిస్తున్నాడని ఋజువై ఆర్నెల్లు జైలు శిక్ష విధించబడింది. తండ్రికి వ్యతిరేకంగా నిలబడి శ్రీమతి కోర్టులో సాక్ష్యం చెప్పటంవల్లనే, జానకిరామయ్యపై కేసు బలపడిందని నలుగురూ అంటున్నారు. ఈ ఉదంతమంతా విచిత్రంగా తోచి, మా ప్రతినిధి జైలులోవున్న జానకిరామయ్యను కలవగా, అతడన్న మాటలివి. "నా కూతురు తన భర్త తరఫున మాట్లాడింది. అంతకన్నా నాకు కావల్సిందేముంది? వాళ్ళ కాపురం బాగుండే పక్షంలో నేను జీవితాంతం జైల్లో వుండమన్నా వుంటాను."

ఈ కేసు జరిగాక, నిజంగానే, ప్రభు, శ్రీమతి అన్యోన్యంగా వుంటున్నట్టు వినికిడి.




యిదేమిటండీ" అంది ఆశ్చర్యంగా.

"నేను మనస్ఫూర్తిగా అడుగుతున్నాను"

"మేష్టారూ.... నేను మీరనుకున్నంత మంచిదాన్ని కాను.... తెలియకా, గడవకా కొంత చేటు, నా బ్రతుకు...." ఆగిపోయింది చెప్ప లేక.

సుబ్బారావు ఆమెని మరి మాట్లాడనివ్వలేదు.

* *

సుబ్బారావు, వసుంధరల జీవితం రెండేళ్ళు మూడు పువ్వులు ఆరు కాయలుగా వెళ్ళకపోయినా ఏ లోటూ లేకుండా సాగిపోయింది. సుబ్బారావు వసుంధరని పరిషత్‌లకి తీసుకువెళ్ళాడు. వసుంధర వుత్తమ నటి అయింది. వాళ్ళ ఆనందానికి ప్రతీకగా ఆడపిల్ల పుట్టింది. కూతురికి పావని అని పేరు పెట్టుకున్నారు. విధి అనేది వుంటుందనుకుంటే దానికి బొత్తిగా మంచి చెడ్డలు, తారతమ్యాలు తెలియవనుకోవాలి. లేకపోతే విధి తన కబంధ హస్తాలు చాపి యేమీ యెరుగని వసుంధర జీవితాన్ని బలి తీసుకుని వుండేది కాదు. సుబ్బారావుకి టైఫాయిడ్ వచ్చింది. ఓ నెల వరకూ అతను తేరుకోలేదు. జ్వరం తగ్గి అతను వసుంధర వద్దంటున్నా వినకుండా కొత్త నాటకం మొదలు పెట్టాడు. నిద్ర లేకపోవడంతో జ్వరం తిరగబెట్టడం-తిరిగి నెల హాస్పిటల్లో వైద్యం జరిగినా లాభం లేక సుబ్బారావు పోవడం జరిగింది.

వసుంధరకి తిరిగి లోకం పెద్ద ప్రశ్నార్థకం అయింది.

భర్త పోయిన మనిషిగా సానుభూతి చూపించే వాళ్ళకంటే చులకనగా మాట్లాడేవాళ్ళే యెక్కువయ్యారు. భూషణం వాళ్ళలో మొదటివాడు.

"సుబ్బారావు తన దారిన తను పోయాడు. పైగా నీ పీకల మీద పిల్ల వొకర్తె."

వసుంధర మాట్లాడ లేదు.

"పోయిన వాళ్ళతో పోలేంకదా. తినాలి, తిరగాలి, పైగా వయసు పొమ్మంటే, దులిపేసుకుంటే పోదు కదా!"

పిలవకపోయినా యింటికి వచ్చే

వాడు. ఏమ్మనేదాకా కదిలేవాడు కాదు. డబ్బు ఆశ చూపాడు. పావనికి చదువు చెప్పిస్తానన్నాడు. తనే సమాజం పెట్టి వేషాలు యిస్తానన్నాడు.

బోసిగా వున్న ఇంటిని చూసి, యెదగవల్సిన కూతుర్ని చూసి, మరో దారి లేక, ఆదరువు లేక వసుంధర భూషణం వుంపుడుగత్తె అయ్యింది.


కిందకితోసేవాళ్ళూ, మరీ కిందకి దింపేవాళ్లూ యెక్కువగా వున్న సమాజంలో పైకి వెళ్ళడం అసంభవం కాక అసంభవం అని వసుంధరకి మరోసారి తెలిసొచ్చింది. అందుకే మొదటిసారి ఆమె గుండె విసవిసలాడింది.

* *

పావనికి పదహారేళ్ళు వచ్చాయి. స్కూల్ ఫైనల్ చదువుతోంది. పావనికి మంచి సంబంధం చూసి పెళ్ళిచేయాలని వసుంధర వొకటే ఆరాటపడుతోంది. తన నటజీవితం, తన అనుభవాలు కూతురికి యే విధంగానూ వుపయోగపడకూడదని ఆమె ఉద్దేశం. ఏనాడూ పావనిని తన కూడా నాటకాలకి గానీ, రిహార్సల్స్‌కి గానీ తీసుకు వెళ్ళేది కాదు. పైగా చాలామంది వసుంధరని అడిగేవారు-పావనిని నాటక రంగానికి పరిచయం చేయమని.

భూషణం కూడా అనేవాడు.

"పావని బావుంటుంది. రెండేళ్లు నాటకాలు ఆడితే, ఆపైన అదృష్టం బావుంటే సినిమా యాక్టర్ అవుతుంది."



# ఆహ్వానం

'విజయ'లో ప్రచురించేందుకు కథలూ, గేయాలూ, కార్టూన్లూ, జోక్సూ పంపవలసినదిగా రచయితలలో కొన్ని ఆహ్వానిస్తున్నాం.

పారితోషికం యీ క్రింది రకంగా ముట్టజెప్పగలం.

| | | |
|---|---|---|
| కథ | 75 | రూపాయలు |
| గేయం | 50 | ,, |
| కార్టూన్ | 15 | ,, |
| జోక్ | 5 | ,, |
| సీరియల్ నవల | | |
| (ఇన్‌స్టాల్‌మెంటుకు) | 125 | ,, |
| నవల | 600 | ,, |

రచయితలు తమ రచనలు పంపేటప్పుడు ఎడ్రస్ యీ క్రింది విధంగా వ్రాయగోరుతాము.

'విజయ'
(స్టోరీస్ సెక్షన్)
80, ధనలక్ష్మీకాలనీ, మద్రాసు - 26.



"వద్దు - అది నటి కావడం నా కిష్టం లేదు"

"ఏం, లాభసాటి కాదనా?" భూషణం నవ్వాడు.

"అది నా కళ్ళ ముందు చెడిపోవడం నా కిష్టం లేదు"

"పెద్ద వాళ్ళందరూ చెడిన తర్వాతే పెద్దవాళ్ళు అయ్యారు"

"అది సంసార పక్షంగాఉంటే చాలు...."

"నీ యిష్టం, కంటికి నుదురుగా వుందని చెప్పాను"

"దాని కో మంచి సంబంధం చూడండి. పెళ్ళిచేసేద్దాం...."

"పెళ్ళా? యెవరు చేసుకుంటారు?" ఆశ్చర్యంగా అడిగాడు భూషణం.

"ఏం, ఎందుకు చేసుకోరు?"

"నాటకాలు వేసే వసుంధర కూతురని అందరికీ తెలుసుకదా!"

వసుంధరకి కళ్ళ నీళ్ళు తిరిగాయి.

దానికి తోడు పావని ఆ సాయంత్రం వచ్చి "అమ్మా-మేం స్కూల్లో నాటకం వేస్తున్నాం" అంటూ చెప్పింది.

యేం నాటకం అని వసుంధర అడగలేదు. భయంగా కూతుర్ని చూసింది.

"ఏమ్మా...."

"వద్దమ్మా పాడు నాటకాలు.."

"నువ్వు నాటకాలు వేస్తావు. నేను వేస్తే తప్పేమిటిట"

తప్పేమిటో వసుంధర చెప్ప లేక పోయింది.

పావని వసుంధర మాట ఖాతరు చేయలేదు.

పావని అదే విషయం ఆ మరు నాడు విద్యాసాగర్‌తో చెప్పింది.

విద్యాసాగర్ పావని వాళ్ళ స్కూల్ హెడ్ మాస్టర్ గారి కొడుకు. స్కూల్లో అతనితోనే పావని నాటకం వేసంది కూడా.

"అంటే మీ అమ్మ నీ పెళ్లి చేయాలని తొందర పడుతోందన్న మాట...."

"ఎవరి అమ్మ అయినా కూతు రికి పెళ్ళి చేయాలనే అనుకుం టుంది...."

"అందరి అమ్మల సంగతీ యెందుకులే" అన్నాడు అదోలా విద్యాసాగర్.

"అది సరే. మరి మా ఇంటికి యెప్పుడు వస్తావు? మా అమ్మ గార్ని నీకు పరిచయం చేయాలి"

"ఎందుకూ?" భయంగా అడి గాడు.

"ఎందుకా? పావని స్నేహి తులు అందరూ కాకపోయినా ప్రాణ స్నేహితు డెవరో మా అమ్మకి తెలియడం మంచిది"

"అలానా!" అన్నాడు అదోలా విద్యాసాగర్.

యింటికి వెళ్ళి పావని నెమ్మ దిగా తల్లితో విద్యాసాగర్ సంగతి చెప్పింది.

వసుంధరకి కూతురు మాటలు వినబడలేదు. యిల్లంతా గిరగిర తిరుగుతోన్నట్టుగా ఉంది.

"ఎంత పని చేశావే!"

"విద్యాసాగర్ మంచివా డమ్మా! బాగా వుంటాడు"

వసుంధరకి చటుక్కున తన చిన్నప్పటి స్నేహితుడు చలపతి గుర్తొచ్చాడు.

అందుకే పావని నిద్రపోతున్నా పన్నెండు గంటల రాత్రి అయినా నిద్ర పట్టలేదు. జీవితం కోరలు చాచి కాటేసే వింత మృగంలా తోచసాగింది, వసుంధరకి....

విద్యాసాగర్‌ని సాయంకాలం తీసుకు వస్తానని వెళ్ళిన పావని ఒంటరిగా తిరిగి రావడం, పైగా కూతురు కళ్ళల్లో విరాళ గూడు కట్టుకొని వుండడం .... అందుకే తెలతెలవారుతున్నా ఆమె భయాలు ఆమెని విడిచిపోలేదు....

హెడ్‌మాస్టర్ గురుమూర్తి వాకిట్లోకి వస్తోన్న వసుంధరని చూసి ఆశ్చర్యపోయాడు. ఒకటి రెండు సార్లు తన చేతులతో వసుంధరకి ప్రజల తరపున బహుమతులు అందజేసిన విషయం ఆయనకి గుర్తుంది.

* *

"నా పేరు వసుంధర అండీ" అంది....

"మీకు తెలిసే వుంటుంది. మా అమ్మాయి మీ స్కూల్లోనే చదువుతోంది,"

"అలానా...."

"మీ అబ్బాయి, మా అమ్మాయి మొన్న స్కూల్లో నాటకం కూడా వేశారుటండీ" పెదాలమీదకి నవ్వు తెచ్చుకుంటూ అంది.

"అవును. వెధవ, చెప్తే విన్నాడు కాదు" వసుంధర నెమ్మదిగా విద్యాసాగర్ తీసుకున్న చొరవ, పావని స్థితి చెప్పి,

"వాళ్ళిద్దరికి త్వరగా పెళ్ళి చేయడం మంచిది, లేకపోతే ఆడపిల్ల, దాని బ్రతుకు నాశనం అవుతుంది"

గురుమూర్తి ఆచార పరాయణుడు. నిష్టాచార గరిష్ఠుడు. విప్పులాంటి వంశంలోంచి తను వుద్భవించానని మురిసిపోతూ వుంటాడు, అలాంటిది ఓ బజారు మనిషి వచ్చి 'నీ కొడుకిలా చేశాడని హెచ్చరించడంతో ఆయనలో వివేకానికి బదులు వీరావేశం రేగింది. పొలికేకలతో విద్యాసాగర్‌ని పిల్చి,

"ఏరా గాడిదా! వీళ్ళమ్మాయి నీకు తెలుసా?" అని ప్రశ్నించాడు. విద్యాసాగర్ తలెత్తి తండ్రినీ, వసుంధరని చూసి తల పంకించి.

"వీళ్ళమ్మాయి ఎవరుట?" అన్నాడు.

"మా పావని బాబూ, అది నా కంతా చెప్పింది,"

"నాకేం తెలియదు. పావని మాతో కలిసి నాటకం వేసిందంతే. ఆ అమ్మాయి చాలా మందితో తిరుగుతుంది నాన్న గారూ" అన్నాడు నేరారోపణ చేస్తూ సాగర్.

"బాబూ! మా అమ్మాయి మీద నిందలు వేయకు. మీ నాన్నగారు పెద్దవారు, వారిముందు అబద్ధం

ఆడకూడదు."

"నిజమే చెప్పాను." విద్యాసాగర్ మేడ మీదికి వెళ్ళిపోయాడు.

"కాదండి బాబుగారూ! కావాలంటే రేపు అమ్మాయిని తీసుకు వస్తాను."

గురుమూర్తి కిందా మీదా చూపి, "చూడమ్మా! మాది పేరుమోసిన కుటుంబం. క్రమశిక్షణ మా వూపిరి. నువ్వెళ్ళి సరిగ్గా పాకబు చేయి. మమ్మల్ని మాత్రం బజారు లోకి లాక్కు...."

వసుంధర యింటికి వచ్చింది. పావనిని పిల్చి పొకటికి పదిసార్లు అడిగింది. తలబాదుకుంది;యేడ్చింది. ఆరాత్రి భూషణంతో అంతా చెప్పి,

"మీరెళ్ళి గురుమూర్తి గారితో మాట్లాడండి. లేకపోతే దాని బ్రతుకు నాశనం అయిపోతుంది."

భూషణం నవ్వేశాడు.

"నీ దంతా పిచ్చి" అన్నాడు.

"నాకసలు ఏం తోచడంలేదు."

"అవును యిలాంటివి జరగడం సహజం. మనం వాటిని జరగనట్టే మర్చిపోవాలి. అంతేగానీ తప్పు మన వెనక వేసుకుని వాళ్ళనీ వీళ్ళనీ వెళ్ళి అడగడం ...."

"అయితే యేం చేద్దాం?"

"రేపు డాక్టరమ్మ దగ్గరకు తీసుకువెళ్ళు. మందు వేస్తుంది.

"అయితే..అయితే దానిపెళ్ళి?"

"వసుంధరా! నీ ధోరణి నీదే. పావనికి యేమని పెళ్ళి చేస్తావు. నే చెప్పిందొకటే దారి. హాయిగా నాతో పంపించు. యేదో సమాజంలో జేర్పిస్తాను"

ఆ రాత్రి చాలా సేపు వసుంధర యేడుస్తూనే వుంది. తన బ్రతుకు నాశనం అయిన రోజు కూడా అంతలా యేడ్చి వుండదు. యెప్పుడో నిద్రపట్టింది.

పావని నాటకాల్లో వేషాలు వేస్తోంది. పావని చుట్టూ యెంతో మంది తిరుగుతున్నారు. బహుమతులు వస్తున్నాయి. ఉత్తమ నటి బిరుదులు యిస్తున్నారు.

కానీ....కానీ....

వసుంధర భయంగా కలలోంచి తేరుకుంది. వాకిట్లోకి వెళ్ళి చూపింది. చీకట్లో మంచంమీద వెక్కి వెక్కి యేడుస్తూన్న పావని కన్పించింది.

"అమ్మా" అని పిల్చింది వసుంధర.

"అమ్మా" అంటూ బావురుమంది పావని.

"వద్దు. భయపడొద్దు. నువ్వు నా బిడ్డవి. నీకేం ఫరవాలేదు! నేనున్నాను" అనేసింది వెర్రిగా వసుంధర.